## కాలమ్ దాటని కథ

ప్రభు నర్సింగ్ హోమ్‌లోని ఆపరేషన్ థియేటర్‌లో డాక్టర్ రాఘవ టెన్షన్‌కు కారణం — ఆపరేషన్ టేబుల్‌మీదున్న పేషెంట్ తన సవతి తల్లి అని కాదు, ఆమెకు పుట్టబోయే బిడ్డ తనకు సంక్రమించే లక్షల ఆస్థిని రెండు భాగాలుగా చీలుస్తుందనే భయం!

ప్రఖ్యాత వ్యాపారవేత్త రాజశేఖరం మూడో భార్యకు సిజేరియన్ ఆపరేషన్ నిర్ధారించి, తనే ఆపరేషన్ చేయడానికి నిర్ణయించుకుంది చీఫ్ డాక్టర్ రోహిణి.

ప్రభు నర్సింగ్ హోంలో రాఘవ అసిస్టెంట్ సర్జన్. రాఘవ పైకి ఎంత మృదు స్వభావుడిగా, ఉత్తముడుగా అగుపిస్తాడో అంత దుర్మార్గుడూ, క్రూరుడూ. కాని తండ్రికీ విషయం తెలియదు. కొడుకు మీద ఏనాడూ దురభిప్రాయంగాని, అనుమానంగాని లేదు.

పుట్టబోయే బిడ్డను ఏ విధంగా చంపాలో పకడ్బందీ అయిన ప్లాను తయారుచేశాడు రాఘవ.

థియేటర్ బయట రాజశేఖరం ఆందోళనగా అటూ ఇటూ తిరుగుతూ ఒక చోట వుండలేకపోతున్నాడు.

ఆపరేషన్ థియేటర్‌లో డాక్టర్ రోహిణి, రాఘవలతోపాటు ఉష, జూలీ అనే ఇద్దరు నర్సులున్నారు. ఆపరేషన్ మొదలైంది. నైవ్స్, ఫోర్సెప్స్ చేతులు మారుతున్నాయి. ఎబ్డామెన్ ఓపెన్ చేయబడింది. థియేటర్‌లోని నాలుగు కళ్ళు గుట్టుగా కలిశాయి. యుటిరస్ కూడా తెరువబడ్డది. లోపల కందగడ్డలా, అస్పష్టంగా కనబడుతోంది బిడ్డ.

## వారసుడు

రాఘవ ఫాలభాగం నుండి కారుతున్న చెమటలకూ, మాస్క్ వెనుకనున్న ముఖంలోని టెన్షన్‌కూ, కళ్ళలోని క్రౌర్యానికీ కారణం తెలిసివున్నది — ఆ థియేటర్‌లో రాఘవ దారుణమైన కుట్రకు తోడ్పడుతున్న ఒక్కరికి మాత్రమే.

డాక్టర్ రోహిణి దీక్షగా ఆపరేట్ చేస్తోంది. రాఘవ ఫెయిత్‌ఫుల్‌గా అసిస్ట్ చేస్తున్నాడు. నర్సులిద్దరూ సిన్సియర్‌గా సహకరిస్తున్నారు. టైం గడుస్తోంది. ఆపరేషన్ ప్రోగ్రెస్ అవుతోంది.

అనుకున్న క్షణం వచ్చింది. బిడ్డ బయట పడ్డది.

ఆ బిడ్డ —

**ఏ బిడ్డనయితే ఈ లోకంలో కళ్ళు తెరిచిన వెంటనే చంపాలని ప్లాను వేశాడో— ఆ ప్లాను అవసరమే లేకుండా పోయింది.**

**ఆ బిడ్డ**

**స్టిల్ బార్న్!**

**— ప్యాటె గౌడ కాకె**

**వెంకటేశ్వరరావు**

వస్తున్న కారొకటి.

అందమైన పూలమొక్కలు ఎన్నో వున్నాయి ఆ గార్డెన్‌లో. హాస్పిటల్ స్టాఫ్‌తో పాటు అక్కడ చేరిన పేషెంట్స్ కూడా ఎంతో అపురూపంగా చూసుకుంటారు వాటిని.

అటువంటి మొక్కలు టైర్ల క్రింద పడి నలిగి నాశనమైపోతున్నా లెక్క చేయకుండా కారును తీసుకొచ్చి వరండా ముందు ఆపుతున్న డ్రయివర్ వంక ఆశ్చర్యంగా చూసిందామె.

ఆమె తప్ప ఆ విషయాన్ని పట్టించుకున్నవాళ్ళు ఎవరూ లేరు. మొక్కమీద చేయి వేసి ఒక్క ఆకును తుంచినా గోల గోల చేసే హాస్పిటల్ స్టాఫ్ కూడా రోడ్డు మీదికే చూస్తున్నారు.

''ఏయ్! ఎవరు మీరు? ఎందుకా మొక్కల్ని నాశనం చేస్తున్నారు?' కోపంగా అడగబోయిన వార్షిక మాటలు గొంతులోనే వుండిపోయాయి, కారులో నుంచి దిగి పరుగు పరుగున తనకేసి వస్తున్న కొందరు వ్యక్తుల్ని చూసేసరికి.

'సాంబు... ఇన్‌స్పెక్టర్‌గారి అబ్బాయి సాంబు వున్నది ఈ గదిలోనేనా?' ఆమెను సమీపిస్తూనే అడిగాడు ఒకతను.

తలవూపింది వార్షిక.

వెంటనే చేయి జాచి ఆమెను గదిలోకి నెట్టాడతను. నోటిని గట్టిగా మూసి, ఒక గోడకేసి నొక్కాడు.

బెడ్‌మీద సాంబును చుట్టుముట్టారు అతనితో పాటు లోపలికి వచ్చిన వ్యక్తులు.

వార్షిక మాదిరిగా బిత్తరపోలేదు సాంబు. వేగంగా రియాక్ట్ అయి, బెడ్ అవతలి ప్రక్కన వుండే వాటర్ జగ్‌ని వారిమీదకు విసిరేశాడు.

చటుక్కున తల వంచుకుని తప్పించుకున్నాడు దాని దారిలో వున్న వ్యక్తి. అది పోయి వరండాలో పడకముందే క్రికెట్ బాల్‌ని పట్టుకున్నట్టు పట్టుకుని నెమ్మదిగా నేలమీద పెట్టాడు మరొకతను.

పాంటు జేబులో నుంచి హేండ్ కర్చీఫ్ నొకదాన్ని తీసి సాంబు ముఖానికి అదిమి పట్టుకున్నాడు ఇంకో వ్యక్తి.

గాలి పీల్చగానే మత్తును కలిగించే పదార్థమేదో అందులో వున్నట్లుంది— అతని చేతిని విదిలించి కొట్టడానికి ప్రయత్నం చేస్తూనే స్పృహ తప్పి వెనక్కి, పడిపోయాడు సాంబు.

క్షణం కూడా ఆలస్యం చేయకుండా అతన్ని చేతుల్లోకి ఎత్తుకున్నాడు మరో వ్యక్తి. మిగిలిన వారందరూ తన చుట్టూ నిలబడి కదులుతుండగా, పది అంగల్లో వరండాను దాటి కారులో పడుకోబెట్టాడు.

గోడకేసి అదిమిన వార్షికను గది మధ్యలో పడేటట్లు బలంగా నెట్టి తను కూడా కారు దగ్గరికి పరిగెత్తాడు మొదటి వ్యక్తి.

రివర్స్ గేరులో నాలుగు అడుగులు వెనక్కి నడిచింది కారు. ఉన్నట్లుండి పక్కకు తిరిగి వేగంగా దూసుకుపోయింది మెయిన్‌గేటును దాటి.

* * *

వెదురు గడను గిరగిరా తిప్పుతూ ఇద్దరు రౌడీలను మట్టి కరిపించాడు జవహర్. మూడోమనిషి ముఖం పగిలిపోయేటట్లు కొట్టి నాలుగో రౌడీని ఎటాక్ చేశాడు.

చేతిలోని బాకు ఎగిరి అవతలపడిపోతుండగా, వెదురు గడ దెబ్బకు బుసబుసా పొంగుతున్న మణికట్టును ఎడమ చేత్తో అదుముకుంటూ వెనుతిరిగా డతను.

అది చూసి వేగంగా లేచి నిలబడ్డారు కింద పడిపోయినవాళ్ళు. తమ ఆయుధాల్ని అక్కడే వదిలేసి, పెద్ద పులి ఏదో వెంటబడి తరుముతున్నట్లు ఒక సందులోకి పరిగెత్తారు.

'ఆగండి! ఆగండిరా రాస్కెల్స్... ఆగండి' కరకర లాడుతున్న కంఠంతో అరుస్తూ వారిని వెన్నంటబోయిన జవహర్ చెవులకు చేరింది హాస్పిటల్లో చెలరేగిన గందరగోళం.

అసలు ఆ తగాదాకే మూలకారణమైన పిల్ల సంగతిని కూడా మరిచిపోయి అటుకేసి పరిగెత్తాడతను.

'సాంబును ఎత్తుకుపోయారు... నా కళ్ళ ముందే సాంబును కిడ్‌నాప్ చేసి కారులో తీసుకుపోయారు...' పిచ్చెక్కినట్లు పరిగెత్తుకుంటూ అతనికి ఎదురువచ్చి చెప్పింది వార్షిక. చెబుతూనే బావురుమంది.

చేతిలోని వెదురుగడ తనకు తెలియకుండానే జారి క్రింద పడిపోతుండగా స్థాణువై పోయాడు జవహర్. షాక్ తిన్నట్లు అలాగే నిలుచుండి పోయాడు.

'రోడ్డుమీది ఫైటింగ్‌ని చూస్తూ అశ్రద్ధగా వున్నాం. ఏదో కారు ఆవరణలోకి వచ్చి వెళ్లినట్లు అనిపించింది గాని, ఇటువంటి దారుణం జరుగుతుందని అనుకోలేదు...' వార్షిక వెనుకే పరిగెత్తుకువచ్చిన ఒక నర్స్ అనడంతో ఈ లోకంలోకి వచ్చాడతను.

'ఎటు వెళ్ళిందా కారు? ఏ రంగులో వుంది??' పార్కింగ్ ప్లేస్‌లో స్టాండ్ వేసి వున్న తన మోటార్ బైక్ వైపు తిరుగుతూ అడిగాడు.

తటపటాయించింది ఆ నర్స్ సమాధానం చెప్పలేక.

'చాక్లెట్ కలర్‌లో వుంది సార్... మా ప్రక్క నుంచే టాంక్‌బండ్‌వైపు వెళ్లింది. ఫైటింగ్‌ని చూస్తూ మేము కూడా సరిగా పట్టించుకోలేదు' వాళ్ళ మాటల్ని వినడానికి గుమికూడిన పౌరుల్లో ఒకతను వెంటనే సప్లయి చేశాడు ఇన్ఫర్మేషన్ని.

రెండు క్షణాల్లో మోటార్‌బైక్ దగ్గరికి పోయి, ఒకే ఒక కిక్‌తో స్టార్ట్ చేశాడు జవహర్. గుండెలు జలదరించేటట్లు హారన్ మ్రోగిస్తూ, హాస్పిటల్ ఆవరణలో నుంచి టాంక్ బండ్‌వైపు తిప్పాడు.

కన్నుమూసి కన్ను తెరిచేటంతలో ఎదురుపడింది టాంక్‌బండ్ మొగదల వుండే లిబర్టీ సినిమా థియేటర్. అక్కడ వున్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌ని చూడగానే బండిని ఆపి ప్రశ్న వేశాడు.

'చాక్లెట్ కలర్ కారా? అవును. చాలా స్పీడ్‌గా బషీర్ బాగ్‌వైపు పోయింది. టాంక్‌బండ్ మీదికి వెళ్ళలేదు...' ఖచ్చితమైన సమాధానం ఇచ్చాడు, ఓవర్ స్పీడ్‌తో ప్రయాణం చేసినందువల్ల ఆ కారును గుర్తుంచుకున్న ఆ కానిస్టేబుల్.

క్లచ్‌ని వదిలి మోటారు బైక్‌ని ముందుకు